పండుగప్పకు రూ.5 వేల ధర

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

5 కేజీల పండుగప్పకు వేలంలో రూ.5 వేలు ధర పలికింది. మంగళవారం రామన్నపాలెం ఉప్పుటేరు వద్ద ఉన్న రేవు నుంచి ఒక మత్స్యకారుడు తెచ్చిన పండుగప్పను వేలం నిర్వహించారు. ఆ చేపను కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి చూపారు. ఆఖరికి ఒక వ్యక్తి ఆ చేపను రూ.5 వేలకు కైవసం చేసుకున్నాడు.

పండుగప్ప చేపను చూపిస్తున్న మత్స్యకారుడు

పచ్చని సీమలో తాగునీటి సమస్య బాధాకరం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

జిల్లాలో ప్రజా చైతన్యయాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - అమలాపురం, అమలాపురం రూరల్

కోనసీమ అంటే పచ్చని పంట పొలాలు కొబ్బరి తోటలతో ఆహ్లాదంగా ఉంటుందని చుట్టూ గోదావరి నది తాగు సాగు నీరుకు కొదవలేదని అనుకుంటే పొరబాటేనని, పచ్చని కోనసీమలో కూడా తాగు, సాగు నీటి సమస్యలతో ప్రజలు బాధపడటం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్ నుంచి సిపిఎం ప్రజా చైతన్య యాత్ర మంగళవారం ప్రారంభమైంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ యాత్ర అమలాపురం పట్టణం, వడ్డెర కాలనీ, ఈదరపల్లి, అంబేద్కర్ నగర్ ,ఎగ్జిబిషన్ రోడ్డు, నక్కా వారి పేట, నడిపూడి, కార్మిక నగర్, ఆశా నగర్, మెట్ల కాలనీతో తొలి రోజు యాత్ర ముగిసింది.

ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. అమలాపురం పట్టణం, రూరల్, ఉప్పలగుప్తం, అల్లవరం, ముమ్మిడివరం మండలాల్లో ఈ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ముందుకొచ్చి తమ సమస్యలు తెలియజేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సిపిఎం తరపున ప్రజా పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 1న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు.

ప్రారంభమవుతున్న యాత్ర

చేనేత కార్మికులతో మాట్లాడుతూ...

ప్రజల సమస్యలను వింటూ...

సమస్యలు ఏకరువు

ప్రజా చైతన్య యాత్ర నిర్వహించిన సిపిఎం బృందానికి ఆయా ప్రాంతాల్లో ప్రజలు సమస్యలను ఏకరువు పెట్టారు. అమలాపురం పట్టణ ఒకటో వార్డు మెట్ల కాలనీలో తాగునీటి సమస్యలను మహిళలు బృందం దృష్టికి తీసుకొచ్చారు. దోమల బెడదతో ఇబ్బంది పడుతున్నామని, కాలనీని ఆనుకుని ప్రహించే పంట కాలువ డ్రెయినేజీగా మారిపోయిందని వాపోయారు. కాలనీకి చెత్త సేకరణ బండి కూడా రావట్లేదన్నారు. ముడి సరుకు ధరలు పెరిగిపోయాయని, ప్రభుత్వం ఆదుకోవాలని బండారులంక చేనేత కార్మికులు తెలిపారు. ఉపాధి కూలీ సక్రమంగా అందట్లేదని, పని దినాలను పెంచాలని బండారులంక ఎగ్జిబిషన్ వీధిలోని ఉపాధి కూలీలు బృందానికి తెలిపారు. చుట్టూ నీరున్నా తాగటానికి గుక్కెడు చుక్క దొరకట్లేదని నడిపూడి నక్కావారి పేట వాసులు వాపోయారు.

అమలాపురం మండలం నడిపూడి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని స్థానికులతో కలిసి శ్రీనివాసరావు పరిశీలించారు. ఖాళీ భూమిని ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సైకిల్ యాత్ర సందర్భంగా కళాకారులు డప్పు వాయిద్యాలతో, ఉద్యమ గీతాలు ఆలపించారు. జిల్లా కమిటీ సభ్యులు జి.కృష్ణవేణి, టి.నాగవరలక్ష్మి, ఎస్.బలరాం, జి.దుర్గాప్రసాద్, డి.వి.రాఘవులు, డాక్టర్ చల్లా రవికుమార్, నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, భాస్కర్‌రావు, కె.గోపాల్, జి.సిద్ధార్థ, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రణీత్ సాయి, చైతన్య, అశోక్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు తాత అంగన్‌వాడీ స్కూల్ కావాలి

కార్మిక నగర్‌లో చిన్నారులు వినూత్న రీతిలో నిరసన

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా అమలాపురం పట్టణం ఆశా నగర్‌లో పర్యటించిన సిపిఎం బృందానికి ఆసక్తికర సంఘటన ఎదురైంది. పార్టీ కార్యదర్శి శ్రీనివాసరావు కాలనీలో సమస్యలు ఏమిటని స్థానికులను ప్రశ్నించారు. అయితే అక్కడున్న చిన్నారులు తమకు అంగన్‌వాడీ స్కూల్ కావాలి చంద్రబాబు తాతయ్య, మాకు అంగన్‌వాడీ స్కూల్ కావాలి పవన్ కళ్యాణ్ మావయ్య అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుమారు 200 కుటుంబాలు పైగా ఏళ్ల తరబడి ఇక్కడే నివాసం ఉంటున్నామని, కాని నేటికీ ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రం అందుబాటులో లేదని స్థానికులు తెలిపారు. కాలనీకి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ప్రతి రోజూ రూ.20 నీళ్లకు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

తాబేళ్ల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - కాకినాడ

సముద్ర తాబేళ్ల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ఎస్ఆర్.వరప్రసాద్ అన్నారు. మంగళవారం హోప్ ఐలాండ్‌లో వన్యప్రాణి సంరక్షణ విభాగం కోరంగి రేంజ్ ఆధ్వర్యంలో సముద్ర తాబేళ్ల పిల్లలు సముద్రంలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తాబేళ్లు పర్యావరణ నేస్తాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామదృష్ణ పర్యావరణ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లి గోవిందరాజులు, శ్రీదేవి సముద్ర తాబేళ్ల పై నిర్వహించిన పప్పెట్రి అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.రవికుమార్, అటవి శాఖ సిబ్బంది ఎస్.వీరభద్రరావు, కె.సిద్దార్ద్, సిహెచ్.ధనలక్ష్మి, కె.మహేష్, షేక్ సుభాని, డి.మహేష్‌బాబు, ఎపి నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సముద్రంలోకి తాబేళ్లను వదులుతున్న అటవీ శాఖ అధికారులు

చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఆప్కో జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేనేత సంక్షోభం వల్ల చేతినిండా పని లేక చేనేత కార్మిక కుటుంబాలు అల్లాడుతున్నాయన్నారు. 2018 ఫిబ్రవరిలో చేనేత పాలకవర్గాల పదవీకాలం ముగిసిన తర్వాత ఇప్పటివరకు పాలకవర్గాల ఏర్పాటుకు ఎన్నికలు జరగకుండా కమిటీలు, పర్సన్ ఇన్‌ఛార్జుల పాలనలో నడుస్తున్నాయని అన్నారు దీంతో సొసైటీల అభివృద్ధి కుంటుపడిందన్నారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్‌ను అందించడం అభినందనీయమన్నారు. చేనేత సహకార సంఘాలకు ఆప్కో బకాయిలు వెంటనే విడుదల చేయించాలన్నారు. ప్రభుత్వం బకాయి పడిన పావలా వడ్డీ, యార్న్ సబ్సిడీ, డిస్కౌంట్ తదితర బకాయిలన్నీ వెంటనే విడుదల చేయించాలని కోరారు. చేనేత సహకార సంఘాల ద్వారా వస్త్రాల అమ్మకాలపై 30 శాతం రిబేటును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చేనేత పరిశ్రమను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు అన్ని రకాల పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.

ముప్పిన వీర్రాజు

నవోదయకు ఇరువురి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మండలంలోని జి.మేడపాడు గ్రామంలోని గాంధీ గ్రామ్ పాఠశాల 5వ తరగతి విద్యార్థిలు ఆకుల సుకుమార్, జామి బాలశ్రీసాయిరోషిత్ ఉత్తమ ప్రతిభను చాటారు. నవోదయ పాఠశాలకు ఎంపిక అయినట్లు పాఠశాల హెచ్ఎం రేచర్ల కుమారి తెలిపారు. ఇద్దరు విద్యార్థులను సర్పంచ్ పటాని దేవి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు, జనసేన నాయకులు తెమ్మనబోయిన రామచంద్రరావు, ఉపాధ్యాయుడు చవ్వాకుల సత్యనారాయణ, ఎంఇఒలు శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య అభినందించారు.

సుకుమార్



రోషిత్

న్యాయం చేయండి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

తన పొలంలోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటున్న వారి నుంచి రక్షణ కల్పించి న్యాయం చేయాలని మండలంలోని పాండవులపాలెం గ్రామానికి చెందిన ఇరటా లక్ష్మి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. తన పొలంలో జీడిమామిడి పంట సాగులో ఉందని, అయితే పక్క పొలానికి చెందిన రైతులు అడ్డాల సూర్యారావు, అడ్డాల వీరన్న తమను అడ్డుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 13వ తేదీన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ఎస్ఐ, సిఐలను కలిసి తనకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. అయితే గత 10 రోజులుగా ప్రతీ రోజు స్టేషన్‌కు వచ్చి వారిని కలిసినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని, పంట చేతికందివచ్చే సమయం కావడంతో తాను పొలంలోకి వెళ్లకపోతే పంటను కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. కావున కలెక్టర్, ఎస్‌పి స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. అనంతరం కిర్లంపూడిలో వైసిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును కలిశారు. తమకు న్యాయం చేయాలని కోరారు. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరటా శివ, అడ్డాల నరసింహమూర్తి, ఒనుగుల సీతయ్య, రేచుకట్ల రాంబాబు, సోమాల శ్రీను, కురిపెల్లి శ్రీను, రెల్లి సోమరాజు పాల్గొన్నారు.

స్టేషన్ వద్ద మాట్లాడుతున్న బాధితులు

ఉప సర్పంచ్ ఎన్నికపై ఉత్కంఠ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పి.వేమవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఉప సర్పంచ్ అత్తిలి సుబ్బలక్ష్మి ఏడాదిన్నర క్రితం వార్డు సభ్యురాలి పదవితోపాటు, ఉపసర్పంచ్ పదవికి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆ పదవి ఖాళీగానే ఉంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలను నిర్వహించేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న పి.వేమవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఉప సర్పంచ్ రాజీనామాతో ప్రస్తుతం 10 మంది వార్డు సభ్యులుగా ఉన్నారు. వీరిలో 3వ వార్డు సభ్యుడు ముసిరెడ్డి రాంబాబు నీటి సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దీంతో ఈ ఎన్నికల్లో ఆయనకు ఓటు ఉంటుందా? లేదా? అనేది చర్చానీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ఈ పంచాయతీని అప్పటి అధికార పార్టీ వైసిపి ఖాతాలో వేసుకుంది. అయితే మారిన రాజకీయ పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న 10 మందిలో నలుగురు కూటమికి మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక వైసిపికి ఆరుగురు సభ్యులు ఉన్నారు. అయితే వీరిలో ఇద్దరు గోడ దూకితే ఉప సర్పంచ్ పదవి కూటమి ఖాతాలోకి వచ్చే పరిస్థితి కన్పిస్తోంది. దీంతో ఈ నెల 27న జరిగే ఎన్నికలో ఉప సర్పంచ్ పదవి ఎవరికి దక్కుతుందో వేచిచూడాల్సిందే.

తనిఖీలు నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు

ఒక వర్గంతో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీహరిరాజు

క్వారీ ప్రాంతాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని ఉప్పంపాలెం గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న క్వారీల్లో అటవీ శాఖ అధికారుల బృందం మంగళవారం తనిఖీలు చేపట్టింది. మండలంలోని ఒక క్వారీపై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్లు అటవీ శాఖ అధికారులు బిఎన్ఎస్.మూర్తి, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్ తెలిపారు. పర్యావరణానికి నష్టం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ ప్రాంతంలో అక్రమంగా తవ్వకాల చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. రిజర్వా ఫారెస్ట్‌లో అక్రమంగా వేసిన మట్టిని తొలగించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

ఇరు గ్రూపుల మధ్య వివాదం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురంలో మంగళవారం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేసే క్రమంలో ఎస్‌సి సామాజికవర్గంలోని రెండు గ్రూపుల మధ్య వివాదం చెలరేగింది. గ్రామంలో ఒక గ్రూపు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. దీంతో ఆ ప్రాంతంలో ఆయన విగ్రహం పెట్టవద్దంటూ మరో గ్రూపు అడ్డుకుంది. దీంతో రెండు గ్రూపుల మధ్య వివాదం నెలకుంది. దీంతో డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ కృష్ణభగవాన్, పెద్దాపురం, జగ్గంపేట ఎస్ఐలు మౌనిక, రఘునందన్‌రావు, సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. ఇరు గ్రూపులతో పోలీసులు మాట్లాడారు. సమస్యను ఇరు గ్రూపులకు చెందిన పెద్దల సమక్షంలో శాంతియుతంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో పోలీసు పికెట్టు ఏర్పాటు చేశారు.

కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

తమపై పనిభారం తగ్గించాలని మండల పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో కార్యదర్శులు ఎంపిడిఒ డి.శ్రీలలితకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ పని భారంతో మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యాలకు గురవుతున్నట్లు చెప్పారు. ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ పనులతో పాటు అదనపు పని భారాలను చేయాల్సివస్తుందన్నారు. సానుభూతితో అర్థం చేసుకుని తమపై అదనపు పని భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శుల సంఘ నాయకులు నక్కా సత్యనారాయణమూర్తి, బివి.రమణ, కళావతి, ఎంకె.సుభాని, వి.శ్రీనివాసరావు, ధర్మరాజు పాల్గొన్నారు.



ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

యోగా ట్రైనర్ సత్యప్రియకు డాక్టరేట్

ప్రజాశక్తి - పిఠాపురం

పుదుచ్చేరిలోని షాన్ బాగ్ కన్వెన్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన యోగా ట్రైనర్ వనం సత్యప్రియకు డాక్టరేట్ లభించింది. రెండు దశాబ్దాలుగా చిన్నారులకు యోగాలో శిక్షణ ఇవ్వడంతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించేలా కృషి చేస్తున్న సత్యప్రియకు ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించారని యూనివర్సిటీ ప్రతినిధులు, జర్మనీలోని గ్లోబల్ ఎక్రిడేషన్ కౌన్సిల్ సభ్యుడు జార్జి ఫ్రెండ్ పీటర్, నేషనల్ రైట్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.కాదిర్వేల్, ఆర్గనైజర్ డాక్టర్ కిమ్, చీఫ్ డాక్టర్ ఏ.గోపికన్నన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న ఆమెను పలువురు అభినందించారు.

డాక్టరేట్‌ను చూపుతున్న సత్యప్రియ

యూత్ పార్లమెంటుకు ఏలేశ్వరం విద్యార్థి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రస్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంటుకు ఏలేశ్వరం విద్యార్థి ఎస్.సాయిప్రదీప్ ఎంపిక య్యాడు. శ్రీకాకుళం జిల్లా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో బిటెక్ చదువుతున్న సాయి ప్రదీప్ ఇటీవల వైజాగ్ గీతం యూనివర్సిటీలో యువ జన వ్యవహారాలు క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన టాప్ 10 మందిలో ఒకరుగా నిలిచాడు. రాష్ట్ర అసెంబ్లీలో జరిగే యూత్ పార్లమెంటుకు శ్రీకాకుళం జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రదీప్ తెలిపాడు. ఈ సందర్భంగా ప్రదీప్‌ను స్పార్క్ సంస్థ సిఇఒ సాయి సందీప్, కుటుంబ సభ్యులు స్నేహితులు అభినందనలు తెలిపారు.

ఎంపికైన విద్యార్థులతో సాయిప్రదీప్

28న కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నగర పంచాయతీ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ గంద్రెటి మంగతాయారు అధ్యక్షతన ఈనెల 28న శుక్రవారం ఉదయం 11 గంటలకు నగర పంచాయతీ కార్యాలయంలో జరుగుతుందని ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎన్.కనకారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అజెండాలోని పలు అంశాలపై చర్చించాల్సి ఉన్నందున కౌన్సిల్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఆదిత్యలో ముగిసిన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో 5 రోజులుగా జరుగుతున్న స్టూడెంట్ ఎనేబుల్‌మెంట్ ప్రోగ్రాం ఫ్రంట్ ఎండ్ వెబ్ టెక్నాలజీపై సదస్సు మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఇన్ఫోసిస్ కంపెనీ ప్రతినిధి మీనాక్షి వ్యాస్, లలిత బంగారే ఆన్‌లైన్‌లో రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించారు. ఈ సదస్సులో హెచ్‌టిఎంఎల్-ది లాంగ్వేజ్, సిఎస్ఎస్ 3 మరియు జావా స్క్రిప్ట్ అనే అంశాలపై అవగాహన కల్పించినట్లు సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ కె.స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సిలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రొ వైస్ ఛాన్సిలర్ అకడమిక్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ ఎస్, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ ఎంవి.రాజేష్, కో-ఆర్డినేటర్ జి.లక్ష్మీకాంతి, తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకులతో విద్యార్థులు

ఆహార ధరలను అదుపు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

మల్టీ ఫ్లెక్స్ థియేటర్లలో ఆహార ధరలు అదుపు చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బయటి ధరకు మల్టీ ఫ్లెక్స్ క్యాంటీన్ ధరకు 20 నుంచి 40శాతం వ్యత్యాసం ఉంటుందన్నారు జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో కన్స్యూమర్స్ ఫోరం, లీగల్ మెట్రాలజీ, సివిల్ సప్లైస్, ప్రజారోగ్య విభాగం అధికారులు తనిఖీలు చేసి, ఆహార ధరల బోర్డులు ఏర్పాటు చేయించడంతోపాటు, ఫిర్యాదుల బాక్సులు, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు నెంబర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. బయటి నుంచి తాగునీరు, ఇతర అల్పాహార వస్తువులు తీసుకువెళ్ళే అవకాశం కల్పించాలన్నారు.

కార్టూ'నిజం'



పనులు చేశారు... మట్టి గుట్టలు వదిలేశారు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో కల్వర్టులు నిర్మించారు. అయితే ఆయా ప్రాంతాల్లో మట్టి గుట్టలను అక్కడే వదిలేశారు. దీంతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్న మట్టిగుట్టలను తొలగించకపోవడంపై పలువురు తప్పుపడుతున్నారు. పట్టణంలోని నెంబర్ టు మార్కెట్లో విఘ్నేశ్వర థియేటర్‌కి వెళ్లే ప్రాంతంలో కల్వర్ట్ నిర్మాణ పనుల కోసం తవ్విన మట్టిని అక్కడే వదిలేశారు. స్థానిక నీలమ్మ చెరువు వద్ద తోట గోపాలకృష్ణ ఉన్నత పాఠశాలకు వెళ్లే మూడు రోడ్ల కూడలిలో పాఠశాల గేటు వద్ద కల్వర్ట్ నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాటుచేసిన మెటీరియల్ వ్యర్థాలు, తొలగించకపోవడంతో ద్విచక్ర వాహన దారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. సామర్లకోట-ఉండూరు ప్రధాన రహదారిలో కొద్ది నెలల క్రితం తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైపులైన్‌కు లీకులు ఏర్పడగా మరమ్మతులు చేపట్టే క్రమంలో రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించకుండా వదిలిపెట్టారు. దీంతో పైపులైన్ నిర్మాణ ప్రాంతంలో గోతులు ఇసుకతో కప్పి వేసి తారు రోడ్డు గాని, సిసి రోడ్డు గానీ నిర్మించకుండా వదిలిపెట్టడంతో రాత్రి సమయాల్లో ఆ రోడ్డున ప్రయాణించే వాహనదారులు గోతిలో పడి గాయాల పాలవుతున్నారు. ఈ ప్రమాదాలు నిత్యం జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శస్తున్నారు. తక్షణమే మట్టి గుట్టలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నీలమ్మ చెరువు వద్ద, హైస్కూల్ గేటు వద్ద మెటీరియల్ వ్యర్థాలు

విద్యార్థిని అలేఖ్యను అభినందిస్తున్న జెఎన్‌టియుకె విసి ప్రసాద్

జెఎన్‌టియుకె విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 పోటీల్లో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన జెఎన్‌టియుకె ఎంసిఎ విద్యార్థిని జిఎన్ఎస్.అలేఖ్యను విసి ప్రొ సిఎస్ఆర్‌కె.ప్రసాద్ అభినందించారు. మంగళవారం విసి ఛాంబర్‌లో ఆమెను అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో యువత భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈనెల 28వ తేదీన నాగార్జున యూనివర్శిటీలో జరగనున్న రాష్ట్ర స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో యుసిఇకె వైస్ ప్రిన్సిపల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ జి.శ్యామ్‌కుమార్, ఎంవిఎస్‌వి.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అప్పులు తీర్చలేక మత్స్యకారుని ఆత్మహత్య

ప్రజాశక్తి - కరప

మండలంలోని ఉప్పలంక గ్రామంలో మత్స్యకారుడు కొప్పనాతి గంగాధర్‌రావు(54) చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు చేపలు వేటకు వెళ్ళి కుటుంబాన్ని పోషిస్తుంటాడు. అతనికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం. ఒక చిన్న బోటు ఉంది. ఈ బోటు మరమ్మతు నిమిత్తం ప్రయివేటు బ్యాంకులో ఇంటిని తాకట్టు పెట్టి రూ.3.50 లక్షల రుణం తీసుకున్నాడు. గత 3 నెలల నుంచి సముద్రపై వేటకు వెళ్ళిన సరియైన ఆదాయం లేక వాయిదాలు ఆలస్యంగా కట్టాడు. మంగళవారంఉదయం 11.00 గంటలకు బ్యాంక్ వాళ్లు ఇంటికి వచ్చి ఆలస్యంగా వాయిదాలను చెల్లించరాదని హెచ్చరించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురియైన గంగాధర్‌రావు తన ఇంటిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతుండగా అతనని కుటుంబ సభ్యులు చూసి క్రిందకి దింపారు. అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యం నిర్ధారించారు. మతుని కూతురు లలిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ టి.సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చేబ్రోలు గ్రామంలోని కొత్తపేటకు చెందిన సలాది వీరపురుషోత్తం(32) మంగళవారం ఉదయం బహిర్భూమికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో జారీ పడి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య పద్మలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం స్కూల్ బస్సు, బైక్ ఢీ కొట్టిన ప్రమాదంలో బైక్‌పై వెళుతున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఎస్‌ఐ వి.మౌనిక సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. క్షతగాత్రులను వెంటనే పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. క్షతగాత్రులు జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు.

వరకట్నం వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

వరకట్నం వేధింపులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మంగళవారం వెల్లడించారు. పట్టణంలోని ఇబిసి కాలనీకి చెందిన కోలా సునీతకు నాలుగేళ్ల క్రితం పిఠాపురం మండలం నవ కండ్రవాడకు చెందిన ఆనంద ప్రసాద్‌తో వివాహం జరిగింది. నాడు కట్నంగా రూ.4.50 లక్షలు, బంగారు ఆభరణాలను ఇచ్చారు. వీరికి ఒక పాప జన్మించింది. ఈ నేపథ్యంలోనే భర్త ఆనందప్రసాద్ అదనపు కట్నం కోసం సునీతను శారీరకంగా, మానసింగా వేధిస్తున్నాడని, అతని తల్లి నాగమణి, ఆడపడుచు తోట సత్యవేణి, తదితరులు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

సర్పంచ్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కోతకు సిద్ధమవుతున్న పంట చేనుపై గడ్డి మందు చెల్లించి ధ్వంసం చేసిన సర్పంచ్ పై ద్రాక్షారమ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తాళ్లపొలం గ్రామ సర్పంచ్ కట్టా గోవిందు అదే గ్రామంలో తన బంధువైన పిల్లి వీర మణికంట, పిల్లి నాగమణికి సంబంధించిన పంట చేలో వివాదాలు ఉన్నాయి. దీంతో సర్పంచ్ గోవిందు అతని చిన్న కుమారుడు కట్టా ప్రియ దుర్గ వెంకటేష్‌తో కలిసి మరో ఇద్దరు కూలీలను తీసుకుని వచ్చి, వరి పొలంలో రాత్రి వేళ పంట పొలాన్ని మొత్తం గడ్డి మందు చల్లించారు. దీంతో కోతకు సిద్ధమైన పంటను నాశనం చేశారని ద్రాక్షారామ పోలీసులకు మణికంఠ ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి ఎస్‌ఐ లక్ష్మణ్ తాళ్లపొలం సర్పంచ్ గోవింద్‌పె నమోదు చేశారు.

2న ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వచ్చే నెల 2న కలెక్టరేట్ల ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్.మునేశ్వరరావు పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఫ్యాప్టో కార్యాలయంలో మంగళవారం మునేశ్వరరావు అధ్యక్షతన తొలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2న కలెక్టరేట్‌ల ఎదుట జరిగే ఫ్యాప్టో ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీలలో కొత్త చట్టంలో స్టడీ లీవ్స్ ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలు బదిలీల్లో చూపించడం మంచిది కాదని, ఇంతవరకు జరిగిన బదిలీల్లో ఆ నిబంధన లేదని దానిని సవరణ చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో ప్రధానకార్యదర్శి యు. వెంకట్రావు, స్టేట్ కౌన్సిలర్ జివివి.సత్యనారాయణ, మోర్త రాజశేఖర్, గుత్తాల వెంకటేశ్వరరావు, మడికి నాగభూషణం, ఎన్.సత్యనారాయణ, పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాపు నేత సూర్యారావు కన్నుమూత

ప్రజాశక్తి - మండపేట

కాపునేత, మండపేట కాపు అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షుడు సిద్ధిరెడ్డి సూర్యారావు (86) అనారోగ్యంతో సోమవారం అర్ధరాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సూర్యారావు మృతిపట్ల మండపేట కాపు సంఘం తదితరులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు.

అందుబాటులో నిత్యావసరాల ధరలు

ప్రజాశక్తి - కాకినాడ

వ్యాపారులు, అధికారులతో సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

వినియోగదారులకు అందుబాటులో నిత్యవసరాల ధరలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జెసి అధ్యక్షతన జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల ధరలు నెలరోజుల క్రితంకి ఇప్పటికీ, గత వారానికి ఇప్పటికే ఉన్న ధరలను పరిశీలించి, అలాగే కందిపప్పు ఇతర పప్పు ధాన్యాలు ధరలు అందుబాటులో ఉన్నది లేనిది సంబంధిత హోల్‌సేల్, రిటైలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం, కందిపప్పు, ఇతర పప్పు ధాన్యాలు, కూరగాయలు అన్నీ అందుబాటు ధరల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, వ్యాపారులను ఆదేశించారు. వినియోగదారుల సంఘ సభ్యులు మాట్లాడుతూ కాకినాడ నగరానికి సంబంధించి జనాభా పెరుగుతున్నందున మరికొన్ని రైతు బజార్ లు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వాన్ని చర్య తీసుకోవాలని కోరారు. జాయింట్ కలెక్టర్ ఈ విషయమై తగు నివేదిక ఇవ్వవల్సినదిగా మార్కెటింగ్ శాఖ వారిని ఆదేశించారు. అదేవిధంగా పాల ప్యాకెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు, ఇతర ఆహార పదార్థాలు ప్యాకింగ్ తప్పనిసరిగా తయారి తేదీని, వినియోగ తేదీని విధిగా ముద్రించాలని, ఏదైనా ముద్రించ కుండా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాల్సింది గా సంఘ సభ్యులకు జెసి సూచించారు. వ్యాపారులందరూ వ్యాపార ప్రదేశాలలో ఆయా వస్తువుల ధరల వివరాలు పట్టీక రూపంలో విధిగా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సత్యనారాయణరాజు, జిల్లా పౌర సరఫరాల మేనేజరు ఎం.దేవుల నాయక్, అసిస్టెంట్ కంట్రోలర్, లీగల్ మెట్రలజీ సలీం, అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ రాఘవేంద్ర కుమార్, కమర్షియల్ టాక్స్ నుంచి జి.పద్మావతి, రైతు బజార్ల ఎస్టేట్ ఆఫీసర్లు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న జడ్జ్ నిరూపబానజోదేవ్

చిన్న వయసులో ఆకర్షణలకు లోనై జీవితాలను పాడు చేసుకోకుండా పోక్సో చట్టంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నాలుగవ అడిషనల్ జెఎఫ్‌సి మెజిస్ట్రేట్ నిరూప బానజో దేవ్ అన్నారు. మంగళవారం రూరల్ మండలంలోని .పి.వెంకటాపురంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫోక్సో రక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భగా న్యాయమూర్తి భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందో వివరించారు. శాసనాల ద్వారా చట్టాలను చేసి వాటి అమలుకు న్యాయవ్యవస్థ ఎలా కృషి చేస్తుందో తెలిపారు. యుక్త వయసుకు వచ్చిన చిన్నారులు ముందుగా తెలుసుకోవలసినవి గుడ్ టచ్..బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాల న్నారు. ఫోక్సో కేసులో అత్యధికంగా ప్రేమ వ్యవహారాలపై వస్తున్నాయని చెప్పారు. హార్మోన్ల ప్రభావం వలన టీనేజీ వయసులో అబ్బాయిలను చూసినప్పుడు అమ్మాయిలకు... అమ్మాయిని చూసిన ప్పుడు అబ్బాయిలకు ఆకర్షణ సహజమేన న్నారు. అది కేవలం అట్రాక్షన్ వల్ల వచ్చే ప్రభావమే తప్ప నిజమైన ప్రేమ కాదన్నారు. చిన్న వయసులో ఆలోచన శక్తి తక్కువగా ఉండటం వలన తీసుకున్న నిర్ణయాలు తప్పుగా ఉంటాయన్నారు. తల్లితండ్రులు చెప్పిన మాటలను ప్రతి ఒక్క విద్యార్థి తప్పక పాటిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం సుశీల, తిమ్మాపురం ఎస్ఐ ఆర్‌విఎన్.మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

29న కొత్తలంకలో మాక్ డ్రిల్

ప్రజాశక్తి - కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ

వరదలు, తుఫానులు ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు చేపట్టాల్సిన తక్షణ సహాయక చర్యలు సంసిద్ధతపై ఈనెల 29న తాళ్లరేవు మండలం కొత్తలంక గ్రామంలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని డిఆర్ఒ జె.వెంకటరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో విపత్తుల నిర్వహణపై ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ సహాయక చర్యలు సంసిద్ధతకు తీసుకోవలసిన చర్యలపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, ట్రాన్స్‌పోర్ట్, ప్రజా రవాణా, ఇరిగేషన్, వ్యవసాయం, మత్స్య, విద్యుత్, పౌరసరఫరాలు, రోడ్డు భవనాలు, సమాచార పౌర సంబంధాలు, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29న కొత్తలంకలో విపత్తుల నిర్వహణపై నిర్వహించే మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మాకు డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మాక్ డ్రిల్‌కు 28వ తేదీన నిర్వహించే టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్‌కు ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ ఎస్.మల్లి బాబు, జిల్లా అగ్నిమాపక అధికారి పివిఎస్.రాజేష్, పౌరసరఫరాల సంస్థ డిఎం ఎం.దేవులా నాయక్, ఐసిడిఎస్ పీడీ కె.విజయకుమారి, ఇరిగేషన్ ఇఇ జి.శేషగిరిరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ కె.భారతి, తాళ్ళరేవు తహశీల్దార్ పి.త్రినాధరావు, ఐ అండ్ పిఆర్ అధికారి రవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జ్యోతిసుధను సత్కరిస్తున్న టిడిపి నాయకులు

జ్యోతిసుధకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని పోలేకుర్రు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై బదిలీ అయిన బొమ్మిడి జ్యోతిసుధ, రాధాకృష్ణ దంపతులను టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం వారం ఘనంగా సత్కరించారు. స్థానిక జైభీమ్ పేటలో జరిగిన ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు జక్కల ప్రసాద్ బాబు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శిగా జ్యోతిసుధ అందించిన సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డమూరి సతీష్, నిమ్మకాయల సత్యనారాయణ మూర్తి, ఏరిపల్లి వీరన్నయాదవ్, ఊడా రాంబాబు, వనమాడి రాంబాబు, దున్నా సింహాద్రమ్మ, పలివెల అప్పారావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గంగాలమ్మ జాతర

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని నాయకంపల్లి సరిహద్దులో మల్లిరెడ్డి వారి పొలాల్లో ఉన్న గంగాలమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లిరెడ్డి కుటుంబీకులు శ్రీరాములు, సత్యనారాయణ, వీర్రాజు, శ్రీనివాసరావు, చిట్టిబాబు, రామకృష్ణ, రాజేంద్ర, గోలి కొండలరావు, బిక్కిన వీర్రాజు పాల్గొన్నారు.

బకాయి పన్ను చెల్లిస్తే వడ్డీపై రాయితీ

ప్రజాశక్తి - పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట

బకాయి ఉన్న ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నులు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లిస్తే 50 శాతం వడ్డీ రాయితీకి ప్రభుత్వం అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ ఎన్.కనకరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు సకాలంలో చెల్లిచకపోతే 2 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుంద న్నారు. ఈనెల 31 తేదీ లోపు ఏక మొత్తంలో చెల్లించిన వారికి 50శాతం వడ్డీ రాయితీ కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని చెల్లింపుదారులు వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈనెల 31వ తేదీ లోగా చెల్లించే వారికి వడ్డీపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలిపారు. మున్సిపల్ పరిధిలో మొదటి అర్ధ సంవత్సరానికి జూన్ నెలాఖరులోగా, రెండవ అర్ధ సంవత్సరానికి డిసెంబర్ నెలాఖరులోగా ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు చెల్లించవలసి ఉందన్నారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 50 శాతం రాయితీ పన్నుల బకాయిలు జమ చేస్తారన్నారు. అలాగే సామర్లకోట పట్టణంలో ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్ను చెల్లింపులపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య చెప్పారు. ఈ వడ్డీ మాఫీ ఈ నెల 31వ తేదీ వరకు ఉందన్నారు. సెలవు రోజుల్లో ప్రత్యేక కౌంటర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం


శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఒ ఉష

'పోషన్ బి పడాయి బి' కార్యక్రమంలో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను అంగన్‌వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఒ జి.ఉష అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని 110 మంది అంగన్‌వాడీలకు 2వ విడత శిక్షణా తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో, బాలలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతూ వారిలో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సుల్తాన్ బీబీ, మంగ, సిహెచ్.వెంకటలక్ష్మి, నిర్మల, వీరలక్ష్మి, టీవీ రమణమ్మ, ఉమాదేవి, చంద్రకళ పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2025' ఘనంగా జరిగింది. మంగళవారం ప్రాజెక్టు ఎక్స్‌పోను డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సృజనాత్మక పరిష్కారాలను ప్రతిపాదించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ప్రదర్శిత ప్రాజెక్టులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్-అకాడెమిక్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్, సంబంధిత విభాగాధిపతి డాక్టర్ మాకినీడి రాజాబాబు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్.నీలిమ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

యువతలోనూ మధుమేహం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

గతంలో మధ్యవయస్కుల వారిలో కనిపించే మధుమేహం నేడు యువతలోనూ కన్పిస్తుందని మెడ్విన్ సంజీవిని హాస్పిటల్ ప్రతినిధి విజయ్ అన్నారు. మంగళవారం స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో వాకర్స్‌కు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా మధుమేహం వేగంగా వ్యాపిస్తుందన్నారు. 30 శాతం మందికి ఈ వ్యాధి ఉన్నా సకాలంలో గుర్తించడం లేదన్నారు. ఇటువంటి వైద్య శిబిరాల వలన వ్యాధిని గుర్తించే అవకాశం లభిస్తుందన్నారు. వ్యాధిగ్రస్తులు రోజు శారీరక వ్యాయామం చేయాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని, మితాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్నప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గాన్ని అభినందిస్తున్న ఎంఎల్ఎ వనమాడి

ఎంఎల్ఎను కలిసిన నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కాకినాడ

ఎంఎల్ఎ వనమాడి కొండబాబును కాకినాడ చిన్న తరహా పాలవర్తక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెమ్మనబోయిన సాయిరాం, వైస్ ప్రెసిడెంట్ సూరంపూడి కృష్ణ, సెక్రటరీ కాళ్ల సూర్యారావు, జాయింట్ సెక్రెటరీ మహాదాసు శ్రీను, ట్రెజరర్ వాసంశెట్టి భాస్కరరావు, సభ్యులు కళ్యాణపు శ్రీను, జ్యోతుల సముద్రం, వంగులపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పెద్దాపురం

సభలో మాట్లాడుతున్న ఫణిబాబు

చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని చేనేత అభివృద్ధి అధికారి ఎస్‌వి.ఫణిబాబు అన్నారు. మంగళవారం స్థానిక ముప్పన రామారావు చేనేత సహకార సంఘ కమ్యూనిటీ హాలులో జరిగిన చేనేత సహకార సంఘ మహాజన సభలో ఆయన మాట్లాడారు. మగ్గంపై నేత నేసే వారికే కాకుండా చేనేత పరిశ్రమపై ఆధారపడి కండెలు చుట్టేవారు, నూలు డబ్బాలు తోడేవారు, ఆసు ఇసిరేవారు, అచ్చులు అతికేవారు, రంగులు వేసే కార్మికులకు కూడా ఈ ఉచిత విద్యుత్ అమలు జరుగుతుందన్నారు. ఈ స్కీములో చేరిన చేనేత కార్మికులు తమ వేతనంలో 8 శాతం జమ చేస్తే ప్రభుత్వం 16 శాతం కలిపి కార్మికులకు అందజేస్తుందన్నారు. సొసైటీ మేనేజర్ తూతిక చంద్రశేఖర్ ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రవీణ్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - సామర్లకోట

పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మృతికి స్థానిక క్రైస్తవ సంఘాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసాయి. మంగళవారం స్థానిక ఆంధ్ర జూబిలీ బాప్టిస్ట్ చర్చిలో జరుగుతున్న సిలువ ధ్యాన ప్రార్థనల్లో ప్రవీణ్ మృతికి సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. ఆయన మరణంపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా విచారణ చేయాలని క్లాప్స్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ బాబు, డాక్టర్ బి.కిరణ్ కుమార్, బాప్టిస్ట్ ఫీల్డ్ కౌన్సిల్ కార్యదర్శి ఐఇ జీవన్.కుమార్, నాయకులు పాల్గొన్నారు.

ప్రగతిలో కొనసాగుతున్న వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న 3 రోజుల వర్క్‌షాప్ మంగళవారానికి రెండో రోజుకు చేరిందని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి.కృష్ణారావు తెలిపారు. బ్రెయినోవిజన్ ప్రతినిధి వి.సాయిపవన్ డేటా సిమ్యులేషన్, ప్రీప్రాసెసింగ్, ఎడ్జ్ అనలిటిక్స్ మోడల్ కన్వర్షన్, టెన్సర్ ఫ్లోలైట్, వర్చువల్ ఎడ్జ్ ఎన్విరాన్‌మెంట్‌ల వివరించారు. ఈ కార్యక్రమంలో ఫాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, ఉప-కోఆర్డినేటర్ పి.రవిశంకర్, విద్యార్థి కోఆర్డినేటర్ పి.సురేష్, ఇసిఇ విభాగాధిపతి వి.ప్రశాంత్, మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎంవి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరెక్టర్ అకడెమిక్స్ డాక్టర్ కె సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ జి.నరేష్ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సార్వత్రిక ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను విస్మరించి ప్రజలకు అన్యాయం చేశాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పత్సమట్ల ఉదయ భాస్కర వర్మ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఎన్నికలు జరిగి దాదాపు ఏడాది గడుస్తున్నా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని వర్మ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అవసరమైన పెట్టుబడి దారులను ఆహ్వానించి పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. రాజధాని నిర్మాణం విషయంలో స్పష్టత నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.

CHANGE OF NAME

I, Viswanadhula Mallikarjuna Rao, S/o. Satyanarayana, R/o. H.No. 3-16-209, Flat No. 502, Swarna Twin Apartments, Sri Vidya Colony, Godarigunta, Kakinada - 533003, has changed my son name from **VISWANADHULA VEERA VENKATA TANISH DURGA PRASAD** (Old Name) to **VISWANADHULA THANISHSRIDURGA** (New Name) for all future purpose.

ఒరిజినల్ మార్కుల మెమో పోయినది

బైపో శ్రీ సంజయ్, S/o. లక్ష్మణరావు, ఇంటి నెంబర్. 4-107, అరుంధతి పేట, లివింగ్ గాడ్ వీధి, చివటం, తూ॥గో॥జిల్లా అను నా యొక్క టెన్త్ క్లాస్ ఒరిజినల్ మార్కుల మెమో **(నం.2210105740)** రు గలది ఇల్లు మారుతుండగా పోయినది. దొరికినవారు పై అడ్రస్‌లోని **7799846683** కు తెలియజేయగలరు.

చిరునామా:
బైపో శ్రీ సంజయ్
S/o. లక్ష్మణరావు, ఇంటి నెంబర్. 4-107, అరుంధతి పేట, లివింగ్ గాడ్ వీధి, చివటం, తూ॥గో॥జిల్లా
సెల్:77998 46683

Before the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
(Application for reference of a Dispute to Arbitration)
AACF No. 40 of 2023

Between:
Peddapuram Syndicate Chits Private Limited, Peddapuram (Regd. No. U 65992 AP 2009 PTC 065377) rep. by its Managing Director / Foreman Sri Chavili Sri Rama Krishna of Peddapuram. ***...Petitioner/ Disputant***
AND
Jonnada Subhadra and Others ***...Respondents/ Opponents***

Opponent No-1:
Jonnada Subhadra, W/o. Veerababu, Gummalla Doddi Village, Korukonda Mandal.

పై నెంబర్ దావాలో డిస్పూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ రూ. 1,67,638/-లు కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో అపోనెంట్స్ నెం.1 అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 08-4-2025వ తేదీన వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల సదరు తేదీ అనగా **ది. 08-4-2025వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరు అయి తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించుదురు.

By Order of
Kakinada **Deputy Registrar of Chits**
Dt: 18-3-2025 KAKINADA

చెక్ బుక్స్ పోయినవి

కాకినాడ జిల్లా, కాకినాడ మునిసిపాలిటీ, గొడారిగుంట, చిన్న శెట్టిబలిజపేట, డోర్.నెం. 3-17-43 ప్రాంత కాపురస్తులు **దాసరి వీరభద్ర రావు కుమార్తె దాసరి కేదారి సుబ్రహ్మణ్యేశ్వరి,** యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా యొక్క గాంధీనగర్ యూనియన్ బ్యాంక్ **A.C.No. 014110100081507** సంబంధించిన చెక్కులు అనగా **2007282 to 2007284, 2007286** నుండి **2007300** వరకు గల ఒక చెక్‌బుక్ మరియు నా యొక్క మరొక ఎకౌంట్ HDFC, నాగమల్లితోట బ్రాంచ్‌కు **A.C.No.50100472961985** ఎకౌంట్ కు సంబందించి **000005,000007** నుండి **000011,000013** నుండి **000055** వరకు గల చెక్ బుక్ మరియు **Chennai Coffee Day A.C.No. 50200071511472** ఎకౌంట్‌కు సంబందించిన మరొక చెక్ బుక్ **000003** నుండి **000100** వరకు గల చెక్ బుక్‌ను నేను కాకినాడ సినిమా రోడ్ నుండి గొడారిగుంట వెళ్తున్న సమయంలో **10-02-2025** న మార్గ మధ్యంలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు. ఎవరికైన ఈ చెక్ బుక్స్ దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు తగిన పారితోషకం ఇవ్వబడును.

D.K. Subrahmanyeswari,
D/o. D. Veerabadhra Rao, D.No. 3-17-43, Chinnasetti Balija Peta, Gudarigunta, Kakinada - 533003, Cell: 9524441919.

IN THE COURT OF THE 7th ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM PROHIBITION AND EXCISE MAGISTRATE, KAKINADA
O.S.No.1019 / 2023

Between:
State Bank of India, Public Corporation constituted under State Bank of India Act, 1955 with its Central Office at Mumbai, local Head Office at Hyderabad and carrying on banking business amongst other places in India in particular at its RAMARAOPETA BRANCH, (BR. CODE 21247) Stressed Assets Resolution Centre (SARC & RASMECC) at Kakinada rep. by its Asst. General Manager, Kakinada ...Plaintiff
and
M/s. Sravya Color World, rep.by its Proprietor Smt. Mudumba Subha & another ...Defendants

To: D1: M/s. Sravya Color World, rep. by its proprietor **Smt. Mudumba Subha**, W/o. Ram Gopal, aged 41 years, Business, (Old Address: D.No.10-4-49, Opp. Subbayya Hotel Lane, Ramaraopet) presently residing at D.No.7-4-12, Sesha Sai Street, Ramaraopet, Kakinada, Kakinada District - 533 004 KJCJ.

D2: Sri Nayani Udaya Bhaskar, S/o. Veerabhadra Rao, aged 39 years, Business, D.No.5-2-52/A, Madireddivari Street, Suryaraopet, Kakinada, Kakinada District - 533 001 KJCJ.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**10-04-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.రమణమూర్తి
అడ్వకేట్, డో.నెం.7-8-12, రామారావుపేట కాకినాడ, సెల్: 9848502492

మహారాజశ్రీ కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 1/2025

Between:
అనందం సూరిబాబు, వయస్సు 48 సం॥లు, S/o. మార్కండేయులు, హిందు, రాజమండ్రి, రాజమహేంద్రవరం District Formerly, E.G.Dt., **-పిటిషనర్**

1. పచ్చిగోళ్ళ సూర్యనారాయణ, వయస్సు 58 సం॥లు, S/o. Not known, Advocate, sri Ramanuja Residency Apartments, RTC Bus Stand Back side, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9849682517, పిన్‌కోడ్: 534301.
2. గమిని నాగేశ్వరరావు, వయస్సు 54 సం॥లు, S/o. సర్వేశ్వరరావు, హిందు, బిజినెస్, ఓనర్: గణపతి థియేటర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9177760077, 9440329493, పిన్‌కోడ్: 534301.
3. కోదాటి వెంకట సూర్యనారాయణ, వయస్సు 68 సం॥లు, S/o. not known, హిందు, బిజినెస్, 4వ వార్డు, కోట సత్తెమ్మ తల్లి గుడి దగ్గర, సత్య శ్రీ మిని ఫంక్షన్ హాల్ Opposite, తిమ్మరాజుపాలెం పోస్ట్, తిమ్మరాజుపాలెం (V), నిడదవోలు మండలం, సెల్: 9866388152, పిన్‌కోడ్: 534301.
4. పాటి అయ్యప్పా మణికంఠ బాల, వయస్సు 33 సం॥లు, S/o. Not known, హిందు, బిజినెస్, శ్రీ చంద్ర ఆటో ఏజెన్సీ, మెయిన్‌రోడ్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 7013460161, పిన్‌కోడ్: 534301.
5. గిద్ద వేణు, వయస్సు 52 సం॥లు, S/o. వెంకటేశ్వరరావు, హిందు, బిజినెస్, LKK Heights Apartmetns, 2nd Left Veedhi, Axis Bank backside, Santhi Nagar, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 7207172967, పిన్‌కోడ్: 534301.
6. రావిపాటి నాగమణి, వయస్సు 62 సం॥లు, W/o. అన్నవరం, హిందు, బిజినెస్, Sita Ramalakshmi Apartments - 205, RTC Bus Stand backside, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9347883674, పిన్‌కోడ్: 534301.
7. ఆలమూరి రాజశేఖర్ @ రాజా, వయస్సు 50 సం॥లు, S/o. Not known, హిందు, బిజినెస్, డో.నెం. 2-19-14, శాంతినగర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 9666577577, పిన్‌కోడ్: 534301.
8. బోనం వాణిశ్రీ అనే వాణి, వయస్సు 55 సం॥లు, W/o. Not known, హిందు, బిజినెస్, శాంతినగర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, పిన్‌కోడ్: 534301.
9. ఉప్పలూరి విజయలక్ష్మి, వయస్సు 45 సం॥లు, W/o. శ్రీనివాసు, హిందు, బిజినెస్, సీతారామలక్ష్మి అపార్ట్‌మెంట్, 205, RTC Bus Stand backside, నిడదవోలు (V), నిడదవోలు మండలం, పిన్‌కోడ్: 534301.
10. ఆర్.త్రినాధ్, వయస్సు 56 సం॥లు, S/o. రుద్రమూర్తి, హిందు, బిజినెస్, నగరం, కేశవరం మండలం, హైదరాబాద్, సెల్: 8125572771, పిన్‌కోడ్: 534301.
11. జి.లక్ష్మి పారరాజు, S/o. not known, వయస్సు 53 సం॥లు, హిందు, బిజినెస్, Sri Lakshmi Watch & Cell Care, గణపతి సెంటర్, నిడదవోలు (V), నిడదవోలు మండలం, సెల్: 8309739589, పిన్‌కోడ్: 534301, JCJ నిడదవోలు.
12. పినిశెట్టి వెంకట నాగబాబు, వయస్సు 37 సం॥లు, S/o. స్వామినాయుడు, హిందు, బిజినెస్, చినగాడవల్లి (V), ఉప్పలగుప్తం మండలం, పిన్‌కోడ్: 533222, JCJ, అమలాపురం.
13. పినిశెట్టి కాశి, వయస్సు 45 సం॥లు, S/o. స్వామినాయుడు, హిందు, బిజినెస్, చినగాడవల్లి (V), ఉప్పలగుప్తం మండలం, పిన్‌కోడ్: 533222, JCJ, అమలాపురం
14. బోడపాటి శ్రీనివాసరావు, S/o. సత్యనారాయణ, వయస్సు 53 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
15. బోడపాటి దుర్గాప్రసాద్, S/o. సాయిబాబు, వయస్సు 38 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
16. సుందరనీడి వెంకట సత్యనారాయణ, S/o. అమ్మిరాజు, వయస్సు 37 సం॥లు, హిందు, బిజినెస్, బోడపాటివారిపాలెం, H/o. పి.గన్నవరం, పి.గన్నవరం మండలం, పిన్‌కోడ్: 533240, JCJ, కొత్తపేట.
17. దొంగ గోపి, S/o. Not known, వయస్సు 35 సం॥లు, హిందు, బిజినెస్, శ్రీ కృష్ణవేణి రివైడింగ్ వర్క్స్, కర్నాటక బ్యాంక్ ఎదురుగా, పాటిమీద, నిడదవోలు - 534301, సెల్: 9849572788, JCJ, నిడదవోలు

...రెస్పాండెంట్లు R1 to R17

పై నెంబరు I.P. లో R1 to R17 రెస్పాండెంట్లపై పిటిషనర్ I.P. పిటిషన్ దాఖలు చేసినారు. పై నెంబరు I.P. పిటిషన్‌లో రెస్పాండెంట్లకు ఏవిధమైన ఆక్షేపణలున్నచో తెలియజేయమని పై శ్రీ కోర్టు వారు **ది. 22-4-2025 సం॥ తేదీన వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరయ్యి ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల ఈ రెస్పాండెంట్లపై పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

కొత్తపేట **K.Rajeev,** Advocate
16-3-2025 Kothpeta,
Cell: 98496 78555